సైన్యం విజయం.. కేంద్రం విఫలం

మొదటిపేజీ తరువాయి...

ప్రతి బుద్ధి జీవి మదిని తొలిచేస్తున్న ప్రశ్నలు ఇవి. మోదీ ప్రభుత్వం, బీజేపీ వ్యవహార శైలి మీద తీవ్రంగా మండిపడుతున్నారు. సోషల్ మీడియాలో, మేధావుల్లోనూ, రక్షణ రంగ నిపుణుల్లోనూ, జియో స్ట్రాటజిస్టుల్లోనూ, చివరికి సామాన్య ప్రజల్లో కూడా ప్రస్తుతం ఇదే చర్చ జరుగుతున్నది. ఇది చర్చ కాదు.. ఒక రకంగా చెప్పాలంటే కోట్ల మంది ప్రజలకు గుండె కోతగా మారింది. 'ఒక సువర్ణ అవకాశాన్ని వదులు కున్నాం.. ఇది కేంద్ర ప్రభుత్వం వ్యూహరాహిత్యం కావొచ్చు.. మోదీ వ్యక్తిగత బలహీనతైనా కావొచ్చు.. మొత్తంమీద శత్రువును ముక్క చెక్కలు చేసి కాళ్ల బేరానికి రప్పించుకునే అవకాశాన్ని కోల్పోయాం' అని మథనం జరుగుతున్నది.

అత్యంత బలహీనంగా పాక్

పాకిస్థాన్ ఇప్పుడు చరిత్రలో ఎన్నడూ లేనంత బలహీనంగా ఉన్నది. అంతర్గతంగా రాజకీయ సుస్థిరత లేదు. అటు బలూచ్ లిబరేషన్ ఆర్మీ, వేర్పాటువాద గ్రూప్‌లు పాకిస్థాన్ సైన్యాన్ని ముప్పుతిప్పలు పెడుతున్నాయి. ఇటు అఫ్గానిస్థాన్ తోనూ సయోధ్య లేదు. ఇతర ఇస్లామిక్ దేశాలు కూడా పాక్‌ను పెద్దగా లెక్క చేయడం లేదు. పాక్‌లో మోస్ట్ పాపులర్ లీడర్, పాకిస్థాన్ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ (పీటీఐ) చీఫ్ ఇమ్రాన్ ఖాన్‌ను జైల్లో వేయడంతో ఆ పార్టీ శ్రేణులు ప్రభుత్వానికి, సైన్యానికి చుక్కలు చూపిస్తున్నాయి. అటు ఉగ్రవాద మూకలు పాక్ లోనే ఎవరిపై, ఎక్కడ, ఎందుకు దాడి చేస్తు న్నాయో కూడా తెలియడం లేదు. దేశవ్యాప్తంగా పేలుళ్లతో విధ్వంసాన్ని సృష్టిస్తున్నాయి. డాలర్‌తో మారకం పడిపోయి, విదేశీ ద్రవ్య నిల్వలు అడుగం టిపోయి, జీడీపీ పతనమై, ఆ దేశం ఆర్థిక సంక్షో భంలో మునిగిపోయింది. చివరికి ప్రజలకు సరి పడా గోధుమ పిండి కూడా కొనుగోలు చేయలేని పరిస్థితి ఉన్నది. పెట్రోల్ ధర లీటర్‌కు రూ.250 దాటింది. దీంతో అక్కడి ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

> కంటిలో నలుసుగా మారిన పాకిస్థాన్ పీడను వదిలించడానికి ఇంతకు మించిన అనుకూల పరిస్థితి ఏముంటుంది? అన్నది ఇప్పుడు దేశవ్యాప్తంగా వినిపిస్తున్న ప్రశ్న. పాక్‌ను ముక్కలు చెక్కలు చేసే అవకాశాన్ని వదులుకోవడం ద్వారా మోదీ ప్రభుత్వం చారిత్రక తప్పిదం చేసిందని అభిప్రాయప డుతున్నారు. దేశ రాజకీయ నాయకత్వం, కేంద్ర ప్రభుత్వం చేసిన పొరబాటు, మోదీ నిర్ణయరాహిత్యం ఫలితంగా దేశానికి తరత రాలకు తేరుకోలేని పెను శాపంగా మారే ప్రమాదం ఉన్నది.

దీనిపై మోదీ వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందనే డిమాండ్ వినిపిస్తున్నది.

యుద్ధంగా మలిచే సువర్ణావకాశం..

ఉగ్రవాదంపై పోరు పేరుతో ఆపరేషన్ సిందూ ర్‌ను మొదలు పెట్టింది.

> పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావ రాలను భారత సైన్యం ధ్వంసం చేసింది. దీనికి అన్ని ప్రపంచ దేశాల నుంచి ఆమోదం లభించింది. భారత్‌కు ఉగ్ర స్థావరాల మీద దాడులు చేసే అధికారం ఉన్నదని మద్దతు పలికాయి. దీనికి ప్రతిగా పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులతో మన దేశ భూభాగంపై, ప్రజలపై, సైన్యంపై, గురు ద్వారాలపై దాడి చేసింది. దీన్ని యుద్ధంగా మలచడానికి ఇంతకు మించి కారణం అవసరం లేదన్నది రక్షణ రంగ నిపుణుల మాట. బలూచిస్థాన్‌ను విడగొ ట్టడానికి గానీ, పీవోకేను స్వాధీనం చేసు కోవడానికి గానీ ఇంతకు మించిన సమయం రాదని మేధావులు చెప్తున్నారు. పాకిస్థాన్ నుంచి బలూచ్‌ను, పీవోకేను వేరుచేసి ఉంటే ఈ దాడికి ఒక పరమార్థం ఉండేది. అలా కాదని కేంద్ర ప్రభుత్వం ఏ ఒత్తిడికి తలొగ్గి.. కాల్పుల విరమణకు అంగీకరించిందో అంతుపట్టడం లేదని రక్షణ నిపుణులు వాపోతున్నారు.

భారత దేశ చరిత్రను గమనిస్తే రాజుల కాలం నుంచి కూడా యుద్ధంలో తాడో పేడో తేల్చుకో కుండా వెనుతిరిగిన సంఘటనలు లేవు. కానీ అన్ని విధాల పైచేయి ఉన్నప్పటికీ ఇప్పుడెందుకు కాల్పుల విరమణను పాటించాల్సి వచ్చిందో ఎవరికీ అర్థం కావడం లేదని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. 'వి జయం అంచుల వరకు వెళ్లి.. ఓటమిని ఒప్పుకో వడం భారత్‌కు అలవాటైంది' అని ప్రముఖ జియో స్ట్రాటజిస్ట్ బ్రహ్మ చెల్లానీ ఘాటుగా వ్యాఖ్యానించారు. 'ప్రస్తుతం పరిస్థితులు భారత్‌కు చాలా అనుకూ లంగా ఉన్నాయి. పాకిస్థాన్ సైనిక శక్తి డొల్లతనం బయటపడింది. పాకిస్థాన్ భారీ సంఖ్యలో డ్రోన్లు, మిస్సైళ్లు ప్రయోగించగా, భారత్ సమర్థంగా అడ్డుకు న్నది. ఇదే సమయంలో భారత సైన్యం పరిమిత సంఖ్యలో మిస్సైళ్లు, డ్రోన్లను ప్రయోగించి లక్ష్యాలను ఛేదించగలిగింది. దీంతో పాకిస్థాన్ వైమానిక దళం డొల్లతనం బయటపడింది. వారి సైనిక శక్తి చాలా బలహీనంగా ఉన్నదని తేలిపోయింది. ఇలా స్పష్టంగా భారత సైన్యం పైచేయి సాధిస్తున్న సమ యంలో కాల్పుల విరమణకు ఎందుకు ఒప్పుకున్నా రన్నది మిస్టరీగా ఉంది. తన ప్రసంగంలో మోదీ దీనికి వివరణ ఇస్తాడనుకుంటే అదీ జరగలేదు' అని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

షరతులు ఏమిటో ఎందుకు చెప్పరు?

యుద్ధాల్లో కాల్పుల విరమణ అసహజమేమీ కాదు. అయితే.. కొంత సమయం తీసుకోవడానికో లేదా లొంగిపోవడానికో దెబ్బతిన్న దేశం కాల్పుల విరమణను ప్రకటిస్తుంటుంది. పైచేయిలో ఉన్న దేశం కాల్పుల విరమణ ప్రకటించాలంటే షరతులు విధిస్తుంది. ఆ షరతులకు శత్రు దేశం ఒప్పుకుంటేనే విరమణకు అంగీకరిస్తామని చెప్తుంది.

> యుద్ధంలో పైచేయి సాధించామని, పాక్ తీవ్రంగా దెబ్బ తిన్నదని, యుద్ధం ఆపా ల్సిందిగా బిచ్చం ఎత్తుకున్నదని ఇప్పుడు మోదీ చెప్పారు. పాకిస్థానే కాల్పుల విరమ ణకు మొదటగా ప్రతిపాదన చేసిందని, మనం అంగీకరించామని పేర్కొంటున్నది. మరి కాల్పుల విరమణ అంగీకరించడానికి మనం విధించిన షరతులు ఏమిటి? అనేది ఎందుకు చెప్పడం లేదని మేధావులు ప్రశ్ని స్తున్నారు. 'పీవోకేను స్వాధీనం చేయాలని అడిగినామా? లేదా పహల్గాంలో కాల్పులు జరిపిన నలుగురు ఉగ్రవాదులను అప్పగిం చాలని డిమాండ్ చేశామా? మున్ముందు భారత్‌పై ఉగ్రదాడులు జరగకుండా పాక్ నుంచి స్పష్టమైన హామీ తీసుకున్నామా?' అని అడుగుతున్నారు.

'లష్కరే తాయిబా చీఫ్ మసూద్ అజర్‌ను వాజ పేయి హయాంలో బీజేపీ ప్రభుత్వం రెడ్ కార్పెట్ వేసి పాకిస్థాన్‌కు పంపింది. ఆ తర్వాత ఇప్పటివరకు దేశంలో అనేక ఉగ్రదాడులకు పాల్పడి, వేల సంఖ్యలో ప్రజలను చంపడంలో అజర్ హస్తం ఉన్నది. కనీసం మసూద్ అజర్‌నైనా చంపామా? అప్పగించేలా పాక్‌కు షరతు విధించామా? అంటే అదీ లేదు. పోనీ మరో మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ హఫీజ్ సయీద్‌ను పట్టుకున్నామా? అంటే అదీ లేదు. ఉగ్రవాదులకు మద్దతు ఇవ్వబోమని పాక్ బహిరంగంగా ఒక ప్రకటన కూడా చేయలేదు' అని విశ్లేషకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ట్రంప్ మాటలో చెప్పాలంటే.. తక్షణ, పూర్తిస్థాయి కాల్పుల విరమణకు కామన్ సెన్స్‌తో ఒప్పు కున్నాం. అమెరికా అధ్యక్షుడు భారత్‌ను, పాకిస్థా న్‌ను ఒకే గాటన కట్టి కామన్‌సెన్స్ అనే పదజాలం వాడుతుంటే ఖండించే ధైర్యం కూడా మోదీ సర్కా రుకు లేకుండా పోయింది. నాడు 1971 యుద్ధం సమయంలో ప్రధాని ఇందిరాగాంధీని అమెరికా అధ్యక్షుడు వైట్ హౌజ్‌కు పిలిపిస్తే.. 'నా దేశం గురించి నేను నిర్ణయం తీసుకుంటాను, నువ్వెవరు చెప్పేది?' అని మొఖం మీదే చెప్పి, అమెరికా అధ్య క్షుడితో జరగాల్సిన సంయుక్త మీడియా సమావే శాన్ని రద్దు చేసుకొని వచ్చారు. ఇటీవల ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఏకంగా అమెరికాలో మీడియా ముందే ట్రంప్‌తో వాగ్వాదానికి దిగి సమావేశం మధ్యలోనే బయటికి వచ్చేశారు. కమెడియన్ నుంచి దేశాధ్యక్షుడిగా ఎదిగిన జెలెన్ స్కీ కూడా రష్యాతో కాల్పుల విరమణ చేసుకోమంటే అమెరికా అధ్యక్షుడినే ఎదిరించి బయటికి వెళ్లిపోయాడు. మరి.. నాడు ఇందిరాగాంధీ చేసిన పని, నేడు జెలె న్‌స్కీ చేసిన పనిని విశ్వగురుగా చెప్పుకొనే మోదీ ఎందుకు చేయలేకపోయారన్నది అంతుచిక్కని ప్రశ్నగా మారింది.

సన్నద్ధమైన తర్వాత ఎందుకిలా?

ఆపరేషన్ సిందూర్ సర్జికల్ స్ట్రైక్స్ తర్వాత పాక్‌తో యుద్ధానికి దేశంలోని అన్ని పక్షాలూ మోదీకి మద్దతిచ్చాయి. పీవోకేను స్వాధీనం చేసుకో వడమే సమస్యకు పరిష్కారం అని కూడా చెప్పాయి. దేశవ్యాప్తంగా యుద్ధ సన్నాహాలు జరి గాయి. 259 ప్రాంతాల్లో సెక్యూరిటీ మాక్ డ్రిల్ నిర్వహించారు. అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీని పిలిపించాలంటూ ఆర్మీ చీఫ్‌కు కేంద్రం అధికారాలు జారీ చేసింది. ఢిల్లీలో అనేక చోట్ల ఎయిర్ రైడ్ సైరన్లు బిగించారు. మరోవైపు.. మోదీ ప్రభుత్వం పాక్‌లోని సైనిక స్థావరాలపై దాడి చేసేందుకు అను మతి ఇచ్చింది. సాధారణంగా ఒక దేశ సైనిక, వైమా నిక స్థావరాలపై మరో దేశం దాడి చేస్తే యుద్ధానికి దారితీస్తుంది. ఈ విషయం తెలిసీ అనుమతి ఇవ్వడం అంటే.. యుద్ధానికి సిద్ధమైనట్టే కదా? అని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇంత చేసిన తర్వాత అకస్మాత్తుగా కాల్పుల విరమణకు ఎందుకు అంగీ కరించారన్నది అసలు ప్రశ్నగా మారింది. పైగా చైనా విదేశాంగ శాఖ మంత్రితో జాతీయ భద్రతా సలహా దారు అజిత్ దోవల్ మాట్లాడుతూ.. 'యుద్ధం భారత్ విధానం కాదని, పాక్‌తో శాంతి పునరుద్ధర ణకు ప్రయత్నిస్తాం' అని కాల్పుల విరమణ తర్వాత సర్ది చెప్పుకున్నారు. ఇతర దేశాల నుంచి ఒత్తిడి రావడం వల్లే మోదీ ప్రభుత్వం కాల్పుల విరమణకు అంగీకరించిందని, తద్వారా దేశం పరువు తీసిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

మనం ఎందుకు తగ్గాం?

> పాకిస్థాన్‌తో ఇప్పటివరకు జరిగిన యుద్ధాలు, సైనిక ఘర్షణలను పరిశీలిస్తే.. భారత్ స్పష్టంగా పైచేయి సాధించడమే కాదు.. ఎప్పుడు ముగించాలన్నది కూడా మనమే నిర్ణయించేవాళ్లం. కానీ ఈసారి మాత్రం మూడో వ్యక్తి తలదూర్చి, మనం ఏం చేయాలో నిర్ణయించాడు. రష్యా-ఉక్రె యిన్, ఇజ్రాయెల్-హమాస్.. ఇలా ప్రస్తుతం జరుగుతున్న యుద్ధాల్లో మూడో దేశం పాత్ర నామమాత్రం. కానీ భారత్-పాక్ మధ్య జరిగిన ఉద్రిక్తతల్లో మాత్రం అమెరికా వచ్చి చేరింది.

భారత సైన్యం బలాన్ని ఎదుర్కోలేక ముందుగా పాకిస్థాన్ నుంచే కాల్పుల విరమణ ఒప్పందం ప్రతి పాదన వచ్చిందని చెప్తున్నారు. ఒకవేళ మన త్రివిధ దళాల దాడిలో వాళ్ల స్థావరాలు దెబ్బతినడం వల్లే కాళ్ల బేరానికి వచ్చి ఉంటే.. 'పాక్ ప్రధాని ఆ దేశంలో విజయోత్సవ ప్రసంగం ఎందుకు చేసి నట్టు?, తామే గెలిచామని ఎందుకు ప్రకటించుకు న్నట్టు' అని విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. ఓటమిని ఒప్పుకున్నవాళ్లు ఎక్కడైనా సంబురాలు చేసుకుం టారా? అని అడుగుతున్నారు. పైగా పాకిస్థాన్ తానే కాల్పుల విరమణ ప్రతిపాదించి ఉంటే మళ్లీ తానే డ్రోన్లతో దాడిచేసి ఒప్పందాన్ని అతిక్రమిస్తుందా? అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణా మాలన్నీ గమనిస్తే మోదీ ప్రభుత్వం ఏ కారణం వల్లనో రాజీ పడినట్టు అనిపిస్తున్నదని మేధావులు, రాజకీయ విశ్లేషకులు అనుమానం వ్యక్తం చేస్తు న్నారు.

మొత్తంగా పహల్గాం దాడి నుంచి ఇప్పటివరకు జరిగిన పరిణామాలను పరిశీలిస్తే భారత సైన్యం విజయం సాధించగా.. మోదీ ప్రభుత్వం విఫలమై నట్టు స్పష్టం అవుతున్నదని వ్యాఖ్యానిస్తున్నారు. పాక్ విషయంలో ఇతరత్రా అవసరాలు ఏమైనా భారత రాజకీయ నాయకత్వాన్ని పట్టు సడలించేలా చేశాయా? ఎవరితో ఎవరు రాజీ పడ్డారు? ఎవరితో ఎవరు సర్దుబాటు చేసుకున్నారు? భారత్ పరువును నట్టేట ముంచుతూ పాక్‌ను బెయిలవుట్ చేసిందె వరు? ఎందుకిలా జరిగిందనేది ఇప్పటికైనా నిజా యితీగా బయటపెట్టాలన్న డిమాండ్ సర్వత్రా విని పిస్తున్నది.

లోకం పోకడ



అయ్యయ్యో.. పేరులో 'పాక్' ఉందని మైసూర్‌పాక్‌ని అలా పడేస్తున్నారేంటండీ!

మూడో పక్షాన్ని ఎందుకు అనుమతించారు?

- ఆ అవసరం ఎందుకొచ్చింది?
- ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి
- శరద్ పవార్ డిమాండ్

ముంబయి, మే 12: ద్వైపాక్షిక అంశమైన కశ్మీర్ విషయంలో మూడో పక్షాన్ని ఎందుకు అనుమ తించాల్సి వచ్చిందో ప్రధాని మోదీ చెప్పాలని ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ డిమాండ్ చేశారు. మోదీ సర్కారు కాల్పుల విరమణకు అంగీకరించిన తీరుపై ఆయన విమ ర్శలు గుప్పించారు. ముంబయిలో మీడియాతో మాట్లా డారు. 'మన దేశానికి సంబంధించిన అంశంపై అమెరికా బహిరంగంగా మాట్లాడటం ఇదే మొదటిసారి. ఇది ఎంత మాత్రం మంచిది కాదు. ఇరుదేశాల ప్రధానుల సమ క్షంలో సిమ్లా ఒప్పందం జరిగింది. దాని ప్రకారం కశ్మీర్ విషయంలో మూడో పక్షానికి చోటులేదు. కాంగ్రెస్ డిమాండ్ చేస్తున్నట్టు పార్లమెంట్ స్పెషల్ సెషన్‌కు నేను వ్యతిరేకం కాదు. కానీ, మిలటరీ అనేది సున్నిత అంశం. అన్ని విషయాలు బహిర్గతం చేయలేరు. అందుకే అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడమే సబబు' అని పవార్ పేర్కొన్నారు.

ట్రంప్ పేరు ఎందుకు ప్రస్తావించలేదు?

ప్రధాని మోదీని నిలదీసిన సిబల్

న్యూఢిల్లీ, మే 12: పాకిస్థాన్‌తో భారత్ సాగించిన యుద్ధంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జోక్యం చేసుకున్నా ప్రధాని మోదీ తన ప్రసంగంలో అమెరికాను కాని, ట్రంప్‌ను కాని ఎందుకు ప్రస్తావించలేదని రాజ్యసభ సభ్యుడు, సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సోమవారం ప్రశ్నించారు. కాల్పుల విరమణపై కుదిరిన అవగాహన గురించి కూడా ప్రధాని వివరణ ఇవ్వలేదని తెలిపారు. మోదీ సోమవారం జాతినుద్దేశించి చేసిన ప్రసంగాన్ని సిబల్ ప్రస్తావిస్తూ సాయుధ దళాల పరాక్రమాన్ని తాము కీర్తిస్తామని, పాకిస్థాన్‌కు దీటుగా జవాబిచ్చినందుకు దేశ ప్రజలంతా సాయు ధ దళాలకు జైకొడతారన్నారు. కాల్పుల విరమణకు తాము మధ్యవర్తిత్వం వహించామ ని ట్రంప్ చేసిన ప్రకటనను గుర్తు చేశారు. భారత్, పాక్ మధ్య అణు యుద్ధాన్ని తాము ఆపామని, యుద్ధాన్ని ఆపితే పెద్ద ఎత్తున వా ణిజ్యం చేస్తామని కూడా తాను రెండు దేశాలకు చెప్పానని ట్రంప్ ప్రకటించారని చెప్పా రు. అమెరికాను, ట్రంప్‌ను ప్రధాని ప్రస్తావించకపోవ డాన్ని సిబల్ ప్రశ్నించారు.

పంజాబ్‌లో పాక్షిక బ్లాకౌట్

కొన్ని ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేత

చండీగఢ్, మే 12: భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతునాన ముందు జాగ్రత్త చర్యల్లో భాగం గా పంజాబ్‌లోని అమృత్‌సర్, హోషియా పూర్ జిల్లాల్లో సోమవారం బ్లాకౌట్ (లైట్లు ఆర్పివేసి చీక టిగా చేయడం) పాటించారు. పంజాబ్ రాష్ట్రం పాకిస్థా న్‌తో 553 కిలోమీటర్ల సరిహద్దును పంచుకుంటున్నది. దీంతో పాక్ దాడులకు తొలుత పంజాబ్‌యే లక్ష్యం గా మారే అవకాశం ఉండటంతో కాల్పుల విరమణకు ముందు బ్లాకౌట్ ఆదేశాలను అధికారులు జారీ చేశారు. జలంధర్‌లోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాను నిలిపివేసినట్టు ప్రకటించారు. సురనాస్సి పరిసర ప్రాంతాల్లో డ్రోన్ల కదలికలున్నట్టు అనుమా నం కలగ డంతో ముందు జాగ్రత్తగా కొన్ని ప్రాంతాల్లో బ్లాకౌట్ పాటించారు. కాగా, పంజాబ్ సరిహద్దులోని పలు ప్రాంతాల్లో సోమవారం సాధారణ పరిస్థితులు నెలకొ న్నాయి. మార్కెట్లు యథావిధిగా పనిచేశాయి. చాలా చోట్ల ఇంకా పాఠశాలలను మూసివేసే ఉంచారు.

కశ్మీర్‌పై మూడో దేశం మధ్యవర్తిత్వం నిజమేనా?

కేంద్రాన్ని ప్రశ్నించిన కాంగ్రెస్

తిరువనంతపురం: కశ్మీర్ విష యంలో మూడో దేశం మధ్యవ ర్తిత్వం నిజమో కాదో కేంద్రం స్పష్టత ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ కోరింది. ఒకవేళ మూడో దేశానికి మధ్య వర్తి త్వ అవకాశం ఇస్తే అది సిమ్లా ఒప్పందాన్ని ఉల్లంఘించినట్టేనని తెలిపింది. కశ్మీర్ అం శం, భారత్-పాక్ కాల్పుల విరమణపై అమెరికా అధ్య క్షుడు డొనాల్డ్ ట్రంప్ నిత్యం ప్రకటనలు చేస్తుండటంతో ఈ విషయమై స్పష్ట త ఇవ్వాలని ఆ పార్టీ అడిగింది. సోమ వారం తిరువనంతపురంలో జరిగిన పార్టీ కార్యక్రమంలో ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ దేశ విదేశాంగ విధానంలో ఏమైనా మార్పు వచ్చి ఉంటే ఆ విషయంపై వీలైనంత త్వరగా పార్లమెంట్ లో చర్చిం చాలన్నారు. 'కశ్మీర్ విషయంలో మూడో పార్టీ జోక్యాన్ని తిరస్కరించే సిమ్లా ఒప్పందం ఉల్లంఘనకు గురైందా?' అని వేణుగోపాల్ ప్రశ్నించారు.

మోదీ దౌత్యం ఫెయిల్!

ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గి 'కాల్పుల విరమణ' ప్రకటన

భారత్, పాక్‌ను ఒకేగాటన కట్టిన ట్రంప్ • అయినప్పటికీ, ఒక్క మాటా అనని మోదీ

ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్‌ను ప్రపంచం ఎదుట దోషిగా నిలబెట్టడంలో ఎన్డీయే విఫలం

ఐఎంఎఫ్‌లో పాక్‌కు వ్యతిరేకంగా సభ్య దేశాల మద్దతు కూడగట్టడంలో ఫెయిల్

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, మే 12 (నమస్తే తెలంగాణ): కాల్పుల విరమణపై మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపిందన్న వార్త ప్రతీఒక్కరినీ షాక్‌కు గురి చేసింది. ఒకవైపు పౌరులను కాపాడుకొంటూనే మరోవైపు పాక్ రేంజర్లకు భారత సైన్యం చుక్కలు చూపిస్తుంటే.. ఢిల్లీలోని ఎన్డీయే సర్కారు మాత్రం కాల్పుల విర మణ నిర్ణయం తీసుకొన్నది. వాణిజ్యం నిలిపేస్తానని బెదిరించడంతోనే మోదీ సర్కారు కాల్పుల విరమ ణకు అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు, మోదీ ఆప్తమిత్రుడు ట్రంప్ స్వయంగా ప్రకటించారు. దీన్ని బట్టి, ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్‌ను అమెరికా సహా సభ్య దేశాల ముందు దోషిగా నిలబెట్టడంలో ప్రధాని మోదీ దౌత్యం విఫలమయ్యిందా? అని రక్షణ రంగ, దౌత్యసంబంధిత నిపుణులు, రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు.

మోదీ ఆప్తమిత్రుడు ట్రంప్ ఇలా..

భారత్-పాక్ మధ్య జరుగుతున్న ఉద్రిక్తతలపై అమెరికా తొలి నుంచీ భిన్న వైఖరిని అవలంబిం చింది. శుక్రవారం ఈ ఉద్రిక్తతలపై అమెరికా ఉపాధ్య క్షుడు జేడీ వాన్స్ మాట్లాడుతూ.. ఇరు దేశాల సైనిక ఘర్షణలో తాము జోక్యం చేసుకోబోమని తెగేసి చెప్పారు. భారత్-పాక్ యుద్ధంలో తలదూర్చబో మన్న ఆయన అది తమ పని కాదని మాట్లాడారు. అంతేకాకుండా ఈ ఉద్రిక్తతలతో తమ దేశానికి ఏ మాత్రం సంబంధం లేదంటూ తేల్చి చెప్పారు. ఆ మరుసటి రోజే.. అమెరికా నుంచి దీనికి భిన్నమైన ప్రకటన వచ్చింది. భారత్-పాక్ కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవ ర్తిత్వం వహించిందని ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ స్వయంగా ప్రకటించారు. అంతేకాదు వాణిజ్యం ఆపే స్తానంటేనే ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీక రించాయని ట్రంప్ స్వయంగా చెప్పారు. ట్రంప్‌ను తన ఆప్త మిత్రుడిగా చెప్పుకొనే మోదీ.. పాక్‌కు అను కూలంగా ట్రంప్ వ్యవహరిస్తుంటే ఆయన్ని ఎందుకు నిలదీయట్లేదు? విరమణకు సంబంధించిన ప్రకటన చేస్తూ.. పాక్‌ను, భారత్‌ను ట్రంప్ ఒకేగాటన కట్ట డంతో పాటు ఇరుదేశాలను ఉద్దేశించి 'కామన్‌సెన్స్' అనే వ్యాఖ్యలను ట్రంప్ చేశారు. దౌత్యపరిభాషలో ఈ వ్యాఖ్యలు అభ్యంతరకరమని నిపుణులు నిలదీ శారు. అయినప్పటికీ, సోమవారం రాత్రి ప్రధాని మోదీ జాతినుద్దేశించి ప్రసంగిస్తూ ఈ విషయంపై ఒక్కమాట కూడా మాట్లాడలేదు. అమెరికా వైఖరిని ప్రశ్నించలేదు. ఇవన్నీ విశ్లేషిస్తే, పాక్‌ను దోషిగా నిల బెట్టే విషయంలో అమెరికా సాయాన్ని తీసుకోవ డంలో మోదీ దౌత్యం ఏమీ పనిచేయలేదేని విశ్లేష కులు చెప్తున్నారు.

ఆర్థిక మూలాల విషయంలోనూ..

ఆర్థిక, ఆహార, రాజకీయ సంక్షోభంతో కొట్టు మిట్టాడుతున్న పాకిస్థాన్ ఐఎంఎఫ్ బెయిల్ అవుట్ ప్యాకేజీపై గంపెడాశలు పెట్టుకొన్నది. ఘర్షణల నేపథ్యంలో పాక్‌కు ఆ ప్యాకేజీ దక్కకుండా చేసి ఉంటే ఆ దేశానికి గట్టిగా దెబ్బ కొట్టినట్లే అయ్యేది. అయితే, దాన్ని అడ్డుకోవడంలో మోదీ ప్రభుత్వం విఫలమైంది. ప్రపంచానికే తాను విశ్వగు రువుగా చెప్పుకొనే ప్రధాని మోదీ.. కేవలం 26 సభ్య దేశాలు ఉన్న ఐఎంఎఫ్‌ను పాకిస్థాన్‌కు రుణం ఇవ్వ కుండా ఎందుకు అడ్డుకోలేకపోయారన్న అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. ఇక, పాక్‌కు రుణం ఇచ్చే సమయం దగ్గరపడుతున్న కీలక సమయంలోనే ఐఎంఎఫ్‌లో భారత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వ్యవహ రిస్తున్న కృష్ణమూర్తి సుబ్రహ్మణియన్‌ను మోదీ సర్కారు తొలగించడం సంచలనంగా మారింది. గడి చిన 80 ఏండ్లలో ఇలాంటి ఆకస్మిక తొలగింపు ఎన్నడూ జరుగలేదని ఆర్థిక నిపుణులు చెప్తున్నారు. రూ. 7.5 కోట్ల ఓ పుస్తక ప్రచురణకు సంబంధించి సుబ్రహ్మణియన్‌ను తొలగించినట్టు ప్రభుత్వ వర్గాలు చెప్తున్నప్పటికీ, ఇలాంటి కీలక సమయంలోనే ఈ నిర్ణయం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇక, భారత్‌కు మిత్ర దేశాలుగా చెప్పుకొనే అమెరికా, నెద ర్లాండ్స్, జపాన్, యూకే, జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, దక్షిణ కొరియా, యూఏఈ, రష్యా, అర్జెంటీనా ఇలా భారత్‌తో కలిసి 26 దేశాలు సభ్యులుగా ఉన్న ఐఎం ఎఫ్‌లో పాక్‌కు రుణమిచ్చే విషయంలో ఏ ఒక్క దేశమూ భారత్‌కు మద్దతు ప్రకటించలేదని వార్తలు వస్తున్నాయి. ఇది దౌత్యపరంగా ఎన్డీయే ప్రభుత్వా నికి పెద్ద వైఫల్యమని విశ్లేషకులు చెప్తున్నారు. పాక్‌కు వ్యతిరేకంగా పోరాడటంలో మోదీ విదేశీ దౌత్యం విఫ లమయ్యిందని ఎన్‌హెచ్ సింగ్ పేరిట ఓ యూజర్ ఎక్స్‌లో వీడియో పోస్ట్ చేశాడు. ఐఎంఎఫ్ నుంచి పాక్‌కు రుణం అందకుండా సభ్య దేశాలను ఒప్పిం చడం కూడా మోదీ ప్రభుత్వానికి చేతకాలేదని ధ్వజ మెత్తాడు. ఇది ముమ్మాటికీ మోదీ ప్రభుత్వ విదేశీ దౌత్య వైఫల్యమేనని మండిపడ్డాడు. మొత్తంగా పహల్గాం ఉగ్రదాడి విషయంలో అంతర్జాతీయ సమాజం ముందు పాక్‌ను దోషిగా నిలబెట్టడంలో మోదీ ప్రభుత్వం విఫలమయ్యిందని అభిప్రాయపడు తున్నారు.

అతిపెద్ద దౌత్య వైఫల్యం

మధ్యవర్తిత్వం వహించడా నికి అమెరికాకు ప్రధాని మోదీ అవకాశం కల్పించారు. భారత్-పాక్ మధ్య మూడో వ్యక్తి రావడం చరిత్రలో ఇదే తొలిసారి. ఇది మోదీ ప్రభుత్వ అతి పెద్ద దౌత్య వైఫల్యం. ఈ చర్యతో ప్రపంచంలో భారత్‌కు ఉన్న ప్రతిష్ఠ మసకబారుతున్నది. ఈ దౌత్య వైఫల్యం సంవత్సరాల తరబడి భారత్‌ను వెంటాడుతూనే ఉంటుంది.

- తన్మయ్ ఘోష్, రాజకీయ విశ్లేషకుడు

అవమానకరం

ట్రంప్ ఒత్తిడితో మోదీ 'కా ల్పుల విరమణ'పై రాజీపడటం ఇబ్బందికరమే కాదు అవమాన కరం కూడా. ఇది దేశంలోని కోట్లాది మంది భారతీయులను ఆశ్చర్యానికి గురి చేసింది. దౌత్యపరంగా ఇది ఎన్డీయే ప్రభుత్వానికి ఓట మిగా చెప్పొచ్చు.

- సుశాంత్ సింగ్, రక్షణ రంగ నిపుణుడు

మరో మిత్ర దేశం తీరు అలా..

యూఏఈ-భారత్‌కు మధ్య దశాబ్దాలుగా మంచి దౌత్య సంబంధాలు ఉన్నాయి. అయితే, పహల్గాం దాడులు జరిగిన సమయంలోనే యూఏ ఈ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి షేక్ అబ్దుల్లా బిన్ జయ